GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 359 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 08-07-2025 | పేజీలు : 4

## 14న ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు



**టి మీడియా,జులై 7,వెలగపూడి:**
ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 14న ఢిల్లీ వెళ్లనున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 14న సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్ళి, మూడు రోజుల పాటు పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా(, జలశక్తి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నట్టు సమాచారం.

# పెరుగుతున్న సిజేరియన్లు



## ప్రమాదంలో తల్లీబిడ్డల ఆరోగ్యం

- ప్రభుత్వ వైద్యశాలల్లో 39.93 శాతం
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో 63.85 శాతం



**టీ మీడియా, జులై 7,అమరావతీ బ్యూరో :**
లోకం చూసే ప్రతి బిడ్డ జననం వెనుక ఓ తల్లి ప్రసవవేదన ఉంటుంది. తన బిడ్డ గర్భం నుంచి బయటకు వచ్చి ఊపిరి పీల్చుకుంటే అప్పటివరకు పడిన బాధను మర్చిపోయి ఆ పసిగుడ్డును ఆప్యాయంగా హత్తుకుంటుంది. అమ్మదనానికి ఓ గుర్తింపుగా చెప్పుకొనే ఈ పురిటి నొప్పులు ఆ సమయంలో అరుపులు ఇప్పుడు వినిపించట్లేదు. ప్రస్తుతం తల్లికి నొప్పి తెలియకుండానే బిడ్డలు భూమ్మీదకు వస్తున్నారు. ఇందుకు కారణం పెరుగుతున్న సిజేరియన్ ప్రసవాలే.వైద్యరంగంలో పెరుగుతున్న వ్యాపార ధోరణితో రోజురోజుకు సిజేరియన్లు పెరుగుతున్నాయి. తర్వాత వచ్చే సమస్యలతో ఏకంగా గర్భసంచి తొలగింపు కేసులూ ఎక్కువవుతున్నాయి. అదేవిధంగా కొత్తగా వృత్తిలోకి వస్తున్న వైద్యులు, సిబ్బందికి సాధారణ ప్రసవాలు చేయడంలో నైపుణ్యం కొరవడుతోంది. గర్భిణులు, వారి సహాయకుల్లో ధైర్యం నింపి సాధారణ ప్రసవాల దిశగా అవగాహన కల్పించే ప్రయత్నమూ చేయట్లేదు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసూతి, శిశు, మత్తు వైద్యనిపుణుల కొరత ఉంది. కొందరు డాక్టర్లు సహజ ప్రసవంలో ఉండే రిస్క్ తీసుకోలేక కేసులు రిఫర్ చేస్తున్నారు. చివరి నిమిషంలో వెళ్తే సిజేరియన్ తప్పట్లేదు.సహజ ప్రసవాలంటే భయం, మంచి ముహూర్తంలో బిడ్డను కని వారి తలరాతలు మార్చేయాలన్న విపరీత పోకడలూ ఇందుకు కారణమవుతున్నాయి. అలాగే ప్రస్తుతం కొందరు వృత్తి, ఉద్యోగ వ్యాపకాల్లో పడిపోయి వయసు మీరిన తర్వాత పిల్లలను కనాలన్న ఆలోచనకు రావడంతో ఆరోగ్య సమస్యలు సాధారణ ప్రసవాలకు ప్రతికూలంగా మారుతున్నాయి.

### తొలి అడుగు తడబడుతోంది

అమ్మదనాన్ని ఆస్వాదించే తొలి అడుగు తడబడుతోంది. ముందే ఆసుపత్రిలో చేరి, నొప్పి బాధ తెలియకుండానే ప్రసవం చేయించుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అత్యవసర పరిస్థితుల్లో తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడేందుకు సిజేరియన్ చేయాల్సి ఉన్నా, చాలా సందర్భాల్లో అవసరం లేకున్నా కడుపు కోసి బిడ్డను బయటకు తీస్తున్నారు. దీంతో రక్తస్రావం, ఎలర్జీ, ఇన్ఫెక్షన్, శక్తి సన్నగిల్లడం లాంటి సమస్యలు, గర్భసంచి తొలగించే పరిస్థితీ ఎదురవుతోంది. బిడ్డల్లోనూ శ్వాసకోశ, ఇతరత్రా దీర్ఘకాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ప్రపంచ ఆరోగ్యసంస్థ మార్గదర్శకాల ప్రకారం సిజేరియన్లు 10-15 శాతానికి మించకూడదు. ఆంధ్రప్రదేశ్ ఆ గీతను ఎప్పుడో దాటేసింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే-5 గణాంకాల ప్రకారం 2019-2021లో దేశంలో అత్యధిక సిజేరియన్లు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 42.44 శాతంతో మూడోస్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో తెలంగాణ (60.7 శాతం), తమిళనాడు (44.94 శాతం) ఉన్నాయి. తాజాగా ఏపీలో పరిస్థితి పరిశీలిస్తే ఇది 50 శాతానికి దాటేసింది.ఎక్కవగా ఆ జిల్లాలోనే : రాష్ట్రంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మే వరకు గణాంకాలు పరిశీలిస్తే మొత్తం ప్రసవాల్లో 53.03 శాతం సి-సెక్షన్ డెలివరీలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ వైద్యశాలల్లో 39.93 శాతం, ప్రైవేట్ ఆసుపత్రుల్లో 63.85 శాతం జరిగాయి. సిజేరియన్లు 50 శాతం దాటిన జిల్లాలు ఏపీలో 17 ఉన్నాయి. అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 8.49 శాతం సిజేరియన్లు జరిగితే అత్యధికంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 75 శాతం జరిగాయి.సాధారణ ప్రసవాలే తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిది. తల్లులు త్వరగా కోలుకుంటారు. తల్లి పాలు, బ్యాక్టీరియా (గట్ మైక్రోబియం) బిడ్డకు చేరి వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. సిజేరియన్ ప్రసవాల్లో తల్లి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇన్ఫెక్షన్, రక్తస్రావం లాంటి సమస్యలకూ ఆస్కారం ఉంది. భవిష్యత్తులో గర్భం దాల్చాలన్నా సమస్యలు తలెత్తుతాయి. చాలామందిలో తొలిసారి గర్భం దాల్చడం ఆలస్యమవుతోంది. గర్భిణుల్లో ప్రసవ సమయంలో నొప్పులు ఎక్కువనే భయం పోగొట్టాలి. అయినవారి సంరక్షణ, నిరంతర వైద్యసేవలు, సూచనలు తప్పనిసరి. ఆసుపత్రులకు వచ్చే గర్భిణుల్లో అవగాహన కల్పించి మానసిక స్థైర్యం నింపితే సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించవచ్చని' విజయవాడలోని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీ శిరీష శాఖమూరి తెలిపారు.

# మనది రైతు ప్రభుత్వం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**టి మీడియా,జులై 7,ములుగు**
మనది రైతు ప్రభుత్వమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% మొక్కజొన్న రైతులు పంట నష్టం జరిగిందని తెలిసిన వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ కు ఫోన్ చేసి ఎంతమంది రైతులు నష్టపోయారు అధికారులతో విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో నీకు అండగా నేనుంటానని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఐదు నెలల కాలంలోనే అన్ని విధాలుగా చర్యలు చేపట్టి మల్టీనేషనల్ కంపెనీ చేత 950మంది రైతులకు నష్టపరిహారం చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు.మనది రైతు ప్రభుత్వం కనుకే రైతుల పక్షాన నిలబడి రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే రైతులకు అన్యాయం జరగకుండా రైతు చట్టం తీసుకురాబోతున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని, వ్యవసాయానికి ముందే రైతులకు రైతు భరోసా పథకం కింద రైతు పెట్టుబడి సాయం అందించడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, అందుకోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతం అంటే తమకెంతో మక్కువ అని, ఏజెన్సీ ప్రాంతంలోని రహదారులు మెరుగు పరుస్తూ అభివృద్ధికి దోహదపడతాయని, ఆనాడే లోటపేట గండి నుండి భద్రాచలం వరకు రహదారులు వంతెనలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు అండగా నిలబడతానని ఆయన అన్నారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు .. సీతక్క

ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, మల్టీనేషనల్ కంపెనీలు ఇచ్చే విత్తనాలు వ్యవసాయ శాఖ అధికారులతో పరిశీలన జరిగిన తర్వాతనే రైతులు వ్యవసాయం మొదలుపెట్టాలని, దళారులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రైతులకు న్యాయం చేయాలని నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టడాన్ని ఓర్చుకోలేక టీఆర్ఎస్ పార్టీ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుందంటే రైతుల పక్షాన వారికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని ఆమె అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకొని నిందలు వేయాలని చూస్తుందన్నారు. ఎవరె ప్రయత్నాలు చేసినా ములుగు జిల్లా అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని ఆమె అన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజలకు గూడును అందించాలని చూస్తుంటే టీఆర్ఎస్ పార్టీ ఓర్చుకోలేకపోతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఎంతో కష్టపడి రైతులకు నష్టపరిహారం అందించడంలో కీలక పాత్ర పోషించిన ములుగు జిల్లా కలెక్టర్ పీఎస్ దివాకర్ ను అభినందించారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి సీతక్క చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.అన్వేష్ రెడ్డిలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ స్టూడియో

### ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**టి మీడియా,జులై 7,హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ గారు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గారిని అజయ్ దేవగణ్ కలిసి ఈ అంశంపై చర్చించారు. తెలంగాణలో సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి స్టూడియో నిర్మాణంతో పాటు సినీ పరిశ్రమలో వివిధ విభాగాలకు అవసరమైన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అజయ్ దేవగణ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వివిధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ రైజింగ్‌కు సంబంధించి మీడియా, సినిమా రంగాలకు ప్రచారకర్తగా ఉంటానని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రికితెలియజేశారు.

## ఐసెట్ ఫలితాల్లో ఆంధ్రా అబ్బాయి సత్తా..

### రిజల్ట్స్‌ను డైరెక్ట్‌గా ఇక్కడ చెక్ చేసుకోండి

**టీ మీడియా, జులై 7,హైదరాబాద్ బ్యూరో:**




తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం రాసిన ఐసెట్ పరీక్ష ఫలితాలను ఉన్నత విద్యామండలి సోమవారం విడుదల చేసింది. జూన్ 8, 9 తేదీల్లో జరిగిన ఐసెట్ ప్రవేశ పరీక్షకు 64,938 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 71,746 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా.. పరీక్ష రాసిన వారిలో 58,985 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. ఐసెట్ ఉత్తీర్ణత శాతం 90.83 నమోదైనట్లు హైయర్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఐసెట్ లో అమ్మాయిలు 30,986, అబ్బాయిలు 27998 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా.. పరీక్షలో కనీసం 25 శాతం మార్కులు సాధిస్తే వారిని ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు. ఐసెట్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ను, డేట్ ఆఫ్ బర్త్, రిజిస్ట్రేషన్ నంబర్ ను ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను అధికారిక వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చు.

### అబ్బాయిలదే హవా..

తెలంగాణ ఐసెట్ ఫలితాల్లో టాప్ 4 అబ్బాయిలే నిలిచారు. ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన క్రాంతి కుమార్ తెలంగాణ ఐసెట్ టాపర్‌గా నిలిచారు. 179.93 మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకున్నాడు.. కామారెడ్డికి చెందిన సాయికృష్ణకు 155.17 మార్కులతో సెకెండ్ ప్లేస్ దక్కింది. మహబూబాబాద్ కు చెందిన కౌశిక్ 3వ ర్యాంక్, హైదరాబాద్ కు చెందిన కృష్ణ వర్ధన్ కు నాలుగవ ర్యాంక్, జగిత్యాలకు చెందిన వైష్ణవికి టాప్ 5 ర్యాంక్ కైవసం చేసుకుంది.

# ఐదేళ్ల చిన్నారి కేసులో..

## చిన్నమ్మ హంతకురాలు



**టీ మీడియా, జులై 7 కోరుట్ల :**
చిన్నారి హత్య కేసులో మిస్టరీ వీడింది. ఐదేళ్ల చిన్నారి ఆకుల హితీక్షని చంపింది చిన్నమ్మ మమతగా పోలీసులు గుర్తించారు. తోడికోడలిపై కోపంతో ఐదేళ్ల చిన్నారి హితీక్షని మమత చంపిందని తేలింది. దాంతో నిందితురాలు మమతను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జగిత్యాల జిల్లా కోర్టుకు చెందిన ఆకుల హితీక్ష అనే చిన్నారి పిన్ని మమత చేతిలో హతమైంది. చిన్నారి హితీక్ష తల్లిదండ్రులపై కోపంతో చిన్నారిని బలి తీసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడింది. హితీక్ష హత్య అనంతరం పోలీసులు పిన్ని మమతను అదుపులోకి తీసుకొని విచారించగా కీలక విషయాలు వెలుగు చూశాయి. నిందితురాలు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నది. ఆన్‌లైన్ బెట్టింగ్‌తో రూ.లక్షలు పోగొట్టుకుంది. ఓ వైపు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేకపోవడం.. మరో వైపు చిన్నారి తండ్రి సంపాదనపై అసూయ, తల్లి నుంచి చిన్నచూపు చూడడంతో వారిపై కక్ష పెంచుకొని బాలికను పక్కింట్లోని బాత్‌రూంలో హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.హితీక్ష హత్య అనంతరం మమత తాను కట్టుకున్న చీరను మార్చుకొని పంజాబీ డ్రెస్ వేసుకున్నట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు.

హత్య జరిగిన ఇంట్లో నుంచి ఓ కవర్ పట్టుకొని బయటకు వచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. హత్యకు వినియోగించిన కత్తి, హత్య సమయంలో నిందితురాలు కట్టుకున్న చీరను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. విచారణలో మమత పోలీసుల ఎదుట నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్య అనంతరం ఆటోలో సంఘటనా స్థలం నుంచి కిలోమీటర్ దూరం వెళ్లి జీఎస్ గార్డెన్ సమీపంలోని వీధిలో హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న చీరను పడేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితురాలిని సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో నిందితురాలు మమతను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, మమతకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. తల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో తాత, హితీక్ష తండ్రి చేరదీయడం గమనార్హం. నిందితురాలి భర్త ఉపాధి కోసం సౌదీకి వెళ్లినట్లు సమాచారం.

# అందరికీ వందనాలు

Spot Speed NEWS
T MEDIA
Please Subscribe : tmedia.net.in & khammamshows.com
tmedia - Youtube, Facebook, Instagram, Twitter

తెలుగు రాష్ట్రాల్లో తొలి డిజిటల్ మీడియా, డిజిటల్‌లో అగ్రగామిగా ఎదిగిన టి మీడియా (టోటల్ తెలుగు మీడియా) మీరు అందించిన సహకారం, ఆశీర్వాదాలతో అనేక అవాంతరాలను ఎదుర్కొంటూ 10వ వసంతంలో (వార్షికోత్సవంలో)కి అడుగుపెట్టింది.

2016లో న్యూస్ ఏజెన్సీ, మీడియా కన్సల్టెన్సీగా ప్రారంభమై, నేడు 14 రకాల డిజిటల్ మీడియా (పేపర్‌లెస్) సేవలు అందించే స్థాయికి చేరుకోవడంలో మా నడవడికే ఒక కారణం. మా వెంట నడిచినవారు ఇచ్చిన ఉత్సాహం మామూలుది కాదు. మేము డిజిటల్ అని అనగానే మమ్మల్ని చూసి నవ్వారు. నా 36 ఏళ్ల జర్నలిస్టు ప్రస్థానంలో ఎదురైన గోరమైన అవమానాలు కూడా ఎదురయ్యాయి. కరోనా కాలంలో కూడా పత్రిక నడిపి, డిజిటల్ మీడియా అంటే ఏంటో చూపించగలిగాం. ఖమ్మం జిల్లాలో తొలి కరోనా కేసు వ్యక్తి భద్రునాయక్‌ను ఇంటర్వ్యూకి తీసుకుని, అనుభవాలను కరోనా మొదటి దశలోనే ప్రజలకు అందించిన ఏకైక మీడియా టి మీడియా. ఈ క్రమంలో మా లోగో రూపశిల్పి నేడు మాతో ప్రయాణంలో లేరు. అనేక మంది వచ్చి వెళ్లారు.

అయినా నాటి నుండి నేటి వరకు నాతో కలిసి నడుస్తున్న డిజిటల్ మీడియా (వెబ్‌సైట్) రూపశిల్పి ఆస్ట్రేలియా నుండి మమ్మల్ని గైడ్ చేస్తూ, మాకోసం అప్పుడే ఇండియాకి వచ్చిన వాసిరెడ్డి సాయితేజ, నేటి మా పెద్దపల్లి/మంచిర్యాల జిల్లాల బ్యూరోకు చెందిన సురేందర్, అదే జిల్లా కు చెందిన క్రైమ్ రిపోర్టర్ వినయ్ కుమార్, గోదావరిఖని ఇంచార్జ్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా బ్యూరో జి. రవి కుమార్ లు %-% సంస్థ ఈ స్థాయికి రావడంలో వారి కృషి మరవలేనిది.

సంస్థను ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు కూడా చేశారు. కార్యాలయం బలవంతంగా ఖాళీ చేయించిన శక్తులు కూడా ఉన్నారు. అప్పటికే నిర్వహణ బాధ్యతల్లో “మేము సైతం” అంటూ ఉన్నత విద్య, అవకాశాలు వదులుకుని వచ్చినవారు కొనసాగుతున్నారు. వారిని ఇబ్బంది పెట్టారు, పడేశారు. అన్నింటినీ తట్టుకుని సంస్థను ముందుకు నడిపిస్తున్నారు.

కొంత మంది జర్నలిస్టు వృత్తిదారులు, ముఖ్యంగా మనం బ్యూరో నామ పురుషోత్తం లాంటి వారు, ఢిల్లీతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని కొంతమంది ప్రింట్/ఎలక్ట్రానిక్ కు చెందిన మిత్రులు నిరంతరం గైడ్ చేయడం, సహకారం అందించడం చేస్తున్నారు.

ఈ క్రమంలో 2021లో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా విభాగం ఏర్పాటు చేసి, డిజిటల్ మీడియాకు ప్రత్యేక గైడ్‌లైన్స్ రూపొందించింది. ఆ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా తెలుగు రాష్ట్రాల్లో అప్‌గ్రేడ్ అయిన, నీతి అయోగ్‌లో నమోదు కావడం తో పాటు, జీఎస్టీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లైసెన్సులు పొందిన తొలి తెలుగు డిజిటల్ మీడియా కూడా టి మీడియా కావడం విశేషం.

ఇవి అన్నీ చేసుకుంటూనే జర్నలిజానికి సంబంధం లేని వారిని జర్నలిస్టు వృత్తిదారులుగా తీర్చిదిద్దడం చేస్తూనే ఉన్నాము. చట్టపరంగా నడిచే డిజిటల్ మీడియా సైన్యం తయారు చేయాలనే ఉద్దేశంతో అనేక డిజిటల్ మీడియా వారికి సహకారం అందిస్తున్నాము. అందుకోసమే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసాము.

2023లో డిజిటల్ మీడియా అక్రిడిటేషన్ కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన గైడ్‌లైన్స్‌కు అర్హత సాధించాము. మా వివరాలన్నీ మా వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంచాము. స్పాట్ న్యూస్‌ను వేగంగా అందిస్తున్నాము. వీడియోలతో కూడిన వార్తలను (యూట్యూబ్ కాదు), మా న్యూస్ వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్నాము. “సామాజికం %-% ప్రజల పక్షం” అనే నినాదానికి లోబడి మా టీమ్ సంస్థను నడుపుతోంది.

సమాజంలో మేము అంతర్భాగం. సమాజ శ్రేయస్సుకు మన వంతు చేయాలని అనుకుని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఇవన్నీ కూడా సమిష్టి ఆలోచనలు, ఆచరణ, స్వీయ నియంత్రణ ద్వారా సాధ్యమయ్యాయి.

ఇన్నాళ్లు టి మీడియా నడుస్తూ ఉండగలిగినందుకు %-% బయట కనిపించని విద్య, వైద్యం, వ్యాపార-వాణిజ్య పెద్దలు, కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, ప్రజా ప్రతినిధులు, అన్ని మతాల పెద్దలు, ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగులు, పలు రంగాలకు చెందినవారు, సామాన్య%-%మధ్యతరగతి వారు, ట్రాన్స్‌జెండర్ సంఘాలవారు... ఇలా ఎందరో తో కలిసి మా నెట్‌వర్క్ విలేకరులు, నిర్వహణ బాధ్యతలలో ఉన్నవారు సంస్థకు ఆర్థిక/సామాజిక/వస్తువుల రూపంలో అందించిన సహకారం వల్లే నిలబడగలిగాం. ఆధునిక యుగంలో ఉన్న పోటీని తట్టుకుని ముందుకు సాగేందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరం. మీరు అందించే ప్రతి సహకారాన్ని %-% సమాజ హితం కోరే నాణ్యమైన జర్నలిజం అందించడానికి వినియోగిస్తాము. జర్నలిజాన్ని అడ్డంగా పెట్టుకొని లగ్జరీ జీవితం అనుభవించాలనే కోరిక మాకు లేదు. ఆ విధానానికి మేము వ్యతిరేకం అని స్పష్టం చేస్తూ, అందరికీ మరోసారి వందనాలు తెలియజేస్తున్నాను.

**శనగపాటి మురళీ కృష్ణ,**
**లిఇండిపెండెంట్ జర్నలిస్టు**
**చైర్మన్: టి మీడియా కుటుంబం**



## యూరియా కొరత సృష్టించవద్దు


- **ఎఓ కామల్ల మహేష్**

**టీ మీడియా,జులై 7,ఎండపల్లి :**
ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు కృత్రిమ యూరియా కొరత సృష్టించవద్దు.మండలంలోని గుల్లకోట గ్రామ రైతు వేదికలో సోమవారం ఫర్టిలైజర్ దుకాణాల యజమానులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఎఓ మహేష్ మాట్లాడుతూ,ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా విక్రయించాలని.దానితో పాటు ఈపాస్ ఎంటర్ చేసి ఎరువులు విక్రయించాలని సూచించారు.యూరియా నిల్వ వున్నా బస్తాలు తప్పని సరిగా రిజిస్టర్ లో నమోదుచేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫర్టిలైజర్ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టం అమలు చేయాలి

- **అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్**

**టీ మీడియా, జులై 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడిన ఐ డి ఓ సి ప్రజావాణి కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ తరఫున ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేయబడింది.ఈ విజ్ఞప్తిలో విద్య హక్కు చట్టం %-% 2009 ప్రకారం వనపర్తి జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25% సీట్లు పేద విద్యార్థులకు ఉచిత విద్య కల్పించే విధంగా అమలు చేయాల్సిందిగా కోరారు.ఈ చట్టం ప్రకారం 6 నుండి 14 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలకు ఉచిత, తప్పనిసరి విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నట్లు పేర్కొంటూ, ప్రైవేట్ పాఠశాలలు కూడా తమ మొత్తం ప్రవేశాల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాల్సిన నిబంధన ఉందని తెలిపారు.ఇది పూర్తిగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాశాఖ, కలెక్టరేట్ సహకరించాలనీ ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలనీ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో జి టి. శ్యామ్ స్టేట్ సెక్రటరీ గోర్ల శైలన్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ, గంధం శివకుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు .


International Human Rights Organization
(In Co-operation With United Nations & International Bar Association)

## మొహర్రం సందర్బంగా పానకం పంపిణీ

- **పాల్గొన్న ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు**

**టీ మీడియా, జులై 7, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మొహర్రం పండుగ సందర్బంగా జామియా మజీద్ మదీనా నగర్ పానకం పంపిణీ కార్యక్రమం చేపట్టగా కొత్తకోట ఎస్ఐ బి.ఆనంద్, వనపర్తి విఆర్ ఎస్ఐ మంజునాథ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపయ్యగారి కృష్ణారెడ్డి , కొత్తకోట ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలీ బాబా ,ఉపాధ్యక్షుడు సయ్యద్ మొయినుద్దీన్,జనరల్ సెక్రెటరీ ఎండి ఖైసెర్ గారు,సెక్రటరీ ఖాదర్ పాషా,ఎఐఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ ఖదీర్ ఖాన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్రాన్ ఖాన్ ,వనపర్తి ఏఆర్ కానిస్టేబుల్ రషాద్ ఖాన్ , సర్ఫరాజ్, టౌన్ జనరల్ సెక్రెటరీ మోసిన , సీనియర్ నాయకుడు ఆరిఫ, అల్తాఫ్,పెయింటర్ నసీర్,కిట్టి షఫీ,ఆత్ఫిడ్,అజహర్ డ్రైవర్,సైఫ్ అలీ ఖాన్, అబిద్,మాసూమ్,జావీద్, అబుల్,తదితరులు పాల్గొని పానకం పంపిణి చేసి ఆనాటి హజ్రత్ హసన్,హుసైన్ త్యాగనిరతిని గుర్తు చేసినందుకు యువతకు అభినందించారు.





## జీ.ఓ.నెంబర్ 282 ని ఉపసంహరించుకోవాలి

- **వేల్పుల కుమారస్వామి జిల్లా అధ్యక్షులు**

**టీ మీడియా,జులై 7,గోదావరిఖని :**
తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్మికుల,ఉద్యోగుల పనిగంటలు పెంచుతూ జీ.ఓ.నెంబర్ 282 ను ఇవ్వడం జరిగింది.దీన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ చౌరస్తాలో జీ.ఓ.కాపీలు దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ...కేంద్రంలో 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి ముందే రాష్ట ప్రభుత్వం జీ.ఓ.విడుదల చేయడం చూస్తుంటే మోడీ విధానాలను తనకన్నా ముందే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.ఒక ప్రక్క మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు దిగుతుంటే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఉన్నప్పటికీ ఈ కరమైన జీ.ఓ.ను విడుదల చేయడం ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రస్తుతం ఉన్న 8 గంటల పనిదిన్నాన్ని మార్చి10 గంటలకు పెంచడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులను,ఉద్యోగులను మోసం చేస్తోందని అన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం జీ.ఓ.నెంబర్ 282 ను ఉపసంహరించుకోవాలని లేదంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య,నాయకులు కట్ల శివ కుమార్, బొజ్జ సతీష్, శ్రీనివాస్, రాజయ్య,సమీర్,గణేష్,పర్శరాములు,దీప,అంజలి,మంజుల,రమా తదితరులు పాల్గొన్నారు.



## మృత్యుల కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి

**టీమీడీయా, జులై 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం 17 వ వార్డు పాత బజార్ కి చెందిన బీఅర్ఎస్ పార్టీ వనపర్తి మండలం సింగల్ విండో వైస్ చైర్మన్ పోతుల పల్లి రాజు తల్లి కీ”శే” పోతులపల్లి చెన్న కిష్టమ్మ గత రెండు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి నివాళు లు అర్పించి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ , వాకిటి శ్రీధర్, మండల పార్టీ గులాం ఖాదర్ ఖాన్,మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, ఉంగులం తిరుమల, స్టార్ రహీం, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, నీల స్వామి,సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, సుగురు రామస్వామి బాలరాజు,తోట శీను, సూర్యవంశం ముని కుమార్, అలీమ్, నక్క బాలస్వామి, భాను, పోతులపల్లి వెంకటేష్, సుగురు శివకుమార్ భాను తదితరులు పాల్గొన్నారు.అనంతరం వనపర్తి మండలం, సవాయి గూడెం గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త,గంధం వీరాస్వామి గత రెండు రోజుల క్రితం మరణించడం చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, నాయకులు డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ప్రత్యూష్ గౌడ్,అంజి నాయుడు తులసి రామకృష్ణ, గంధం చంద్రమౌలీ, రాము, మాషన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**టీ మీడియా ,జులై 7, అమరచింత:**
మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మరియు అమరచింత మండలాల్లో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి. కార్యకర్తల కోరికమేరకు మక్తల్ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలలో హైమాస్ లైట్స్ వేయించడానికి తనకు వచ్చిన రైతుబంధు డబ్బులను 3.33 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి మరోసారి తన దాతృత్వాన్ని, ఉదారత్వాన్ని చాటుకున్నాడు.అనంతరం ఆత్మకూరు పట్టణంలో మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీ అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో జరిగిన డా . బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భముగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తరువాత ఆత్మకూరు లోని 5 వ వార్డులో హైమాస్ లైట్ కి భూమి ఎంపికచేసి, వారం రోజులల్లో లైట్ ఏపిస్తానన్నారు. అమరచింత మండలంలో బీజేపీ మండల అధ్యక్షురాలుశ్రీమతి డా.మంగా లావణ్య ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ పదాధికారుల సమక్షములో పాల్గొని దివంగత %ణతీ%. శ్రీ.శ్యామాప్రకాష్ ముఖర్జీ జయంతి కార్యక్రమంలో డా .బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి పద్మశాలి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అమరచింత, ఆత్మకూరు మున్సిపాల్టీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు, సింగిల్ విండోల డైరెక్టర్ల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం డాక్టరేట్ బిరుదుపొందిన డా.బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ని సన్మానించిన ఆత్మకూరు మరియు అమరచింత మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలలో జిల్లా నాయకులూ,ఆయా మండలాల నాయకులూ, కార్యకర్తలు,మాజీ మండల అధ్యక్షులు, పదాధికారులు,నూతనంగా ఎన్నుకోబడిన మండల కమిటీ సభ్యులు పాల్గొని బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.




## పుంజుకుంటున్న బీఆర్ఎస్

- **పార్టీలోకి ఎరువ సాయిప్రసాద్ యాదవ్**

**టీ మీడియా, జులై 7, వనపర్తి బ్యూరో :**
వచ్చే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటు తుందా? అంటే అవును అని చెప్పవచ్చు. మాజీ మంత్రి సమక్షంలో రోజురోజుకు చేరికలతో పుంజుకుంటున్న బీఆర్ఎస్, ఓడిపోయిన వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కసితో గ్రామాలలోకి దూసుకుపోతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అనేక హామీలతో ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలు అమలు కాకుండా స్థానిక ఎన్నికల్లోకి కాంగ్రెస్ పోతే ఓటమి చెందే పరిస్థితి వస్తుంది. హామీల అమలు కాకపోవడంతో ప్రజలు కాంగ్రెస్పై గుర్రున ఉన్నారు. రాబోవు రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీలోకి ప్రవాహంలా చేరికలు.కె.సి.ఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ప్రజలు.కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాగా స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.యువ నాయకులు ఎరువ. సాయిప్రసాద్ యాదవ్ ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అదివారం మాజీ మంత్రినిరంజన్ రెడ్డి సమక్షంలో యువ నాయకులు సాయి ప్రసాద్ యాదవ్ వివిధ గ్రామాల నుండి 200మంది బి.జె.పి,కాంగ్రెస్ పార్టీల తన అనుచరులతో భారీ ర్యాలీతో పట్టణములో చింతల హనుమాన్ దేవాలయం నుండి గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, వివేకానంద చౌరస్తా,భగీరథ చౌరస్తా మీదుగా జిల్లా పార్టీ కార్యాలయం చేరుకొని నిరంజన్ రెడ్డికి శాలువ, బొకే ఇచ్చి పార్టీలో చేరారు. సాయిప్రసాద్ తో పాటు చేరిన నాయకులు,కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు.సాయి ప్రసాద్ మాట్లాడుతూ నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు అని నియోజక వర్గాన్నీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని నమ్మి పార్టీలో చేరానని నాశక్తిమేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కురుమూర్తి యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,నాయకులు మాధవ్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,డేగ.మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్పూర్నరసింహ, సుదర్శనరెడ్డి,చిట్యాల.రాము, ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్నాగన్నయాదవ్, ప్రేమ్నాథ్రెడ్డి, కుమార్యాదవ్, మాజీసర్పంచ్లో పాల్నాయక్, సయ్డ్.జెమీల్, మునికుమార్, సేనాపతి, పి.సురేష్, నాగేంద్రం, సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాలు

- **గద్వాల కృష్ణ ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు**

**టీ మీడియా, జులై 7,వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు మరియు ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో హాస్పిటల్ లోని మూడు వార్డుల్లో, పిల్లల వార్డులో ప్రస్తుతి అయినా స్త్రీలకు ఆపిల్స్, ఆరెంజెస్ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అటువంటి గద్వాల కృష్ణ ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జన్మ ధన్యమైందని, ఎందుకంటే తాను 31 సంవత్సరాలుగా ఎస్సీల్లో ఉన్నటువంటి 59 కులాలకు సమాన న్యాయము చేకూర్చుటకు , రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తన నిరంతర ఉద్యమాల ద్వారా ఒత్తిడి పెంచి ఎస్సీలలో వర్గీకరణ సాధించాడని, తద్వారా అత్యధికంగా ఉన్నటువంటి మాదిగలకు 15% రిజర్వేషన్లలో 9% సాధించాడు. ఎస్సీ/ ఎస్టి ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు జీవోను సాధించడం ద్వారా ఈనాడు అనేక మంది ఎస్సీ / ఎస్టీ ఉద్యోగులు గజిటెడ్ ఉద్యోగులుగా పదోన్నతులు పొందారని, వికలాంగులు, వృద్ధులు వితంతువుల కు పెన్షన్లు 500 నుండి నేడు 2000 నుండి 4000 వరకు పొందుతున్నారు, అదేవిధంగా ఈ సమాజంలో ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలతో పాటు బడుగు బలహీన,మైనార్టీ వర్గాలకు” ఆరోగ్యశ్రీ పథకం” సాధించుట ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని కొనియాడారు.రానున్న రోజుల్లో కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ చేస్తారని ఆకాంక్షించారు.పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టరు బి. బంగారయ్య, కేశపాగ కేశవులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సిరీన్ కుమార్ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ లో ఏఎంసీ చైర్మన్**

**టీ మీడియా ,జులై 7, వరంగల్ బ్యూరో :**
పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ని 2 వార్డ్ కు చెందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బొమ్మకంటి రుద్రమదేవి- చంద్రమౌళి ఇల్లు మంజూరు కావడం జరిగింది. ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెండో వార్డులో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఏ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని గత ప్రభుత్వం కేవలం అసమర్థ పాలన పరిపాలించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకునే రీతిలో నడిపిస్తున్నదని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కట్టుకుని బాగుపడాలని అర్హులైన వారికి ఇండ్లు %శ్రీ% మంజూరు చేసి వారిని ఆదుకునే రీతిలో ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఏఎంసి డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి - చంద్రమౌళి, (ఎస్సీ సెల్ అధ్యక్షులు) , కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, పోరండ్ల వేణు, బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, దావు పరమేశ్వర్ వార్డ్ ఆఫీసర్ కృష్ణంరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మడికొండ కవిత చంగల్ రావు, రిటైర్డ్ హెచ్ఎం ఆకునూరి పుష్ప విజయ్ కుమార్, రిటైర్డ్ సిఎస్ఐ పాస్టర్ రే,,బొచ్చు ప్రకాశం మంద మహేష్ , ఒంటేరు అమర్నాథ్, కుక్ మూడి రాజారాం చుక్క శాంతి కుమార్, దుప్పటి అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## హామీల అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

- **బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి**

**టీ మీడియా, జులై 7, పెబ్బేరు :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 1 వ వార్డులోని కర్రెమ్మ గుడి దగ్గర టెంకాయ కొట్టి బిఆర్ఎస్ నాయకులు ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతపట్టణం ప్రతి వార్డులలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరచిన నిధులను వార్డులలో సీసీ రోడ్లు వేయుచున్నారని, ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్లు బోగస్అనీ అర్హులకు ఇవ్వకుండా అనర్హులకే కేటాయించారని, వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు దళిత బంధు పథకం, నిరుద్యోగులకు సంవత్సరానికి ?2 లక్షల ఉద్యోగాలు, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకానికి 1,50000=00, తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాయమైపోయిందని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని, ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేకల కర్ర స్వామి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి శేఖర్ గౌడ్ వేణు సోప్పరి బీచ్ పల్లి సంతోష్ వి సాయి రెడ్డి యాదగిరి గౌడ్ మన్యం గోనెల సహదేవుడు గంధం వెంకటయ్య సంతోష్ శ్రీనివాస్ రెడ్డి సంబురాము వసంత్ గోవర్ధన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు రాములు శేఖర్ ఆచారి రాములు ఎర్రం సిద్దు రమేష్ శేఖరయ్యా నాగన్న తదితరులు పాల్గొన్నారు.






## షీ టీం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం

**టీ మీడియా,జులై 7,పెద్దపల్లి:**
రామగుండం సిపి ఆదేశాల మేరకు,షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపెల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని ప్రజలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ... మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**టీ మీడియా,జులై 7, పెద్దపల్లి :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.నంల్తానాబాద్ మండలం,కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని,భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలి

- డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి

**టీ మీడియా,జులై 7, గోదావరిఖని :**
పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన



కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గౌతమి నగర్ లో డ్రై రీసోర్స్ సెంటర్, కంపోస్ట్ యారర్డ్ ను సందర్శించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...చెత్తను ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఇస్తే రీ సైకిలింగ్ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు.అంతకుముందు హనుమాన్ నగర్ ప్రాంత వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.కుక్క కాటు నుండి తప్పించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై గోదావరి చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు.ఆ తరువాత మేడిపల్లి రైతు వేదిక వద్ద వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు.అన్నపూర్ణ కాలనీ లో గోడాలపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో నగర పాలక సంస్థ ఎఇ తేజస్విని,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్,కుమారస్వామి,హెల్త్ అసిస్టెంట్ సంపత్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సిఓ శ్వేత,వార్డు అధికారులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రం

**టీ మీడియా,జులై 7,గోదావరిఖని :**
కాంట్రాక్టు కార్మికులకు,కార్మికుని కుటుంబానికి ఉచిత వైద్యం సౌకర్యం,ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని,మైన్స్ ఏరియాలో క్యాంటీ న్సౌకర్యం పూర్తిస్థాయిలో కలిపించాలి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం కార్మికులకు వేతనాలు పెంచాలని, హామీలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి గోదావరిఖని ఆర్కే గార్డెన్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్జిటు అధ్యక్షులు కమటం సందీప్,కార్యదర్శి రాసగట్ల భాస్కర్,ఆర్ఎస్ఎల్ కార్మికులు ప్రవీణ్,రత్న శ్రీనివాస్,సింగరేణి ఏరియా హాస్పిటల్ కార్మికులు వెంకటేష్,రవి,రాజ్,బోరింగ్ డిపార్ట్మెంట్ కార్మికులు రవికుమార్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, జులై 7, వనపర్తి బ్యూరో :**



ఆరోగ్యశ్రీ కి మార్గదర్శి,వికలాంగుల పెన్షన్కు సూత్రధారి ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, తీన్మార్ మల్లన్న జిల్లా ఈ అధ్యక్షుడు విజయ్, సోమవారం ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనతో ఉన్న సంబంధాల కారణంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుడానికి సికింద్రాబాద్ పార్శిగుట్ట లోని ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ . ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ వనపర్తి లోని అఖిలపక్ష ఐక్యవేదికకు సంఘీభావం తెలిపారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా దగ్గరకు రండి అని ఆప్యాయంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో చరణ్, కృష్ణయ్య, రాము, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో వందే భారత్ రైలు

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాధూర్



**టీ మీడియా, జులై 7మంచిర్యాలబ్యూరో :**
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాధూర్ సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ను సందర్శించారు. అమృత పథకంలో భాగంగా రూ. 24 కోట్లతో మంచిర్యాల రైల్వే స్టేషన్ లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. స్టేషన్ లోపల, బయట కలియతిరిగి అక్కడ జరుగుతున్న పనులు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులు చురుకుగా సాగుతున్నాయని చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతోపాటు వారి భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలునిలిపేందుకు పరిశీలిస్తున్నామన్నారు. దీంతోపాటు న్యూఢిల్లీ నుంచి విశాఖపట్నంకు వెళ్లే ఏపీ ఎక్స్ప్రెస్ను ఆపాలని డిమాండ్ ఉన్న నేపథ్యంలో దానిని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**టీ మీడియా , జులై 7, మంచిర్యాల బ్యూరో:**



జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఆర్కే సెవెన్ గని పై కార్మిక సంఘాల జేఏసీ గేట్ మీటింగ్లో పాల్గొన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తారీఖున జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెప్పి కార్మికులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు పొగాకు రమేష్, తొంగల రమేష్, పిట్ సెక్రెటరీ బానోత్ రాజు నాయక్ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పాదం శ్రీనివాస్ కోశాధికారి కొప్పూరి ప్రతాప్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ సప్పరాజు,బి.ఆర్ ఇంచార్జ్ గురుమూర్తిబిరుదు శ్రీనివాస్ కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రత్నాకర్ రెడ్డి. టిబిజికేఎస్ శ్రేణులు కార్మికులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన సునీల్ వాల్మీకి

**టీ మీడియా, జులై 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 20 వార్డ్ గాంధీనగర సిసి రోడ్డు పనులు పరిశీలించిన బీఅర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి. ఇప్పుడు వనపర్తి వార్డులలో జరుగుతున్న పనులు అన్ని గత బీఅర్ఎస్ కెసిఆర్ సర్కారు హయాంలో ఎస్ఎన్అర్ కృషి మేరకు టీయుఎఫ్ఐడిసి ద్వారా కేటీఅర్ మంజూరు చేసిన నిధుల పనులు.సెప్టెంబర్ 22, 2023లో టీయుఎఫ్ఐడిసి ద్వారా వనపర్తి మున్సిపాలిటీ కి మంజూరు అయినా జీఓ వివరాలు కూడా ఉన్నాయి.వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రధాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ చేయించి, వనపర్తి వార్డులలో అనేక మౌలిక సదుపాయలు పార్కుల అభివృద్ధి, చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దారు.గతంలో ఎస్ఎన్అర్ సెప్టెంబర్ 2023 లో మంజూరు చేసిన నిధులు అందులో భాగంగానే నేడు వనపర్తి లో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధి పనులు.అబద్ధాలా హామీలు, డిక్లరేషన్ లు, గ్యారంటీ లతో వచ్చిన కాంగ్రెస్ సర్కారు రైతులను, మహిళలను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసి కాలయాపన చేస్తున్నది.ఈ సందర్భంగా సునీల్ వాల్మీకి, బాలరాజు, కోమరి రాజు, వెంకటేష్, గణేష్, పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాల పంపిణి

**టీ మీడియా, జులై 7,ఎండపల్లి:**



సోమవారం గుల్లకోట గ్రామంలోని రైతువేదికలో ఏఓ మహేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి రైతులకు కంది విత్తనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది విత్తనాలు కావాల్సిన ప్రతి ఒక్క రైతు వారి యొక్క పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు తప్పని సరిగా వెంట తెచ్చుకొని గుల్లకోట రైతు వేదికకు వెళ్లి విత్తనాలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డి, ఎఈఓలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**టీ మీడియా జులై 7, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను ఆవిష్కరణ చేసిన అనంతరం కేక్ కట్ చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు రాచర్ల సరేష్ తో మాదిగలందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నూరి రాజేందర్,ఆరింద సతీష్,రేణిగుంట్ల పోశం,కాదాసి సంపత్,ఆర్ముల పోశం,సలిగొమ్ముల రమేష్,దాసరపు ఆగయ్య, రామిళ్ళ మల్లేష్ ,పూర్ణచందర్,కలువల శ్రీనివాస్, కలువల శంకర్, సుభాష్, గట్టయ్య స్వామి,రాచర్ల అనిల్ పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినీ ఇండియా

- కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, జులై 7,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అనేది భారతదేశంలో ఉన్న అన్ని జాతీప్రజల భంధగారం అని దీనిని మినీ ఇండియాఅంటుంటే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు.నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పన స్తావరంగా కుత్బుల్లాపూర్ మారిందాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింద అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు

- పీఎం కుసుమ్ పథకం అమలు పై సమీక్ష

**టీ మీడియా జులై 7, పెద్దపల్లి:**



సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం కుసుమ్ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...పిఎం కుసుమ్ పథకం క్రింద రైతులు లేదా రైతు సహకార సంఘాలు వారి భూమిలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని, విద్యుత్ సంస్థలకు ఉత్పత్తి చేసిన విద్యుత్తు ను అమ్మడం ద్వారా నెల నెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు.మన జిల్లాలో 4 రైతు సహకార సంఘాల ద్వారా పీఎం కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 9 నెలల కాలంలో 4 చోట్ల 1 మెగా వాట్ చెప్పిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలని, ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తు ఎన్.పి.డి.సి.ఎల్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. టీజీ రెడ్కో నోడల్ ఏజెన్సీ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.మార్కెట్ లో తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత అంశంలో రాజీ పడకుండా చూడాలని,టాప్ 10 కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసే కార్యాచరణ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసక్తి గల కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం,నిర్వహణ కు ఒప్పందం చేసుకోవాలని,ఈ ప్రక్రియ కు పకడ్బందీ మార్గదర్శకాల తయారు చేయాలని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం భూమి లెవెలింగ్ పనులు ప్యాక్స్ పూర్తి చేయాలని అన్నారు.విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం నాబార్డు ద్వారా రుణాలు అందిస్తామని అన్నారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఇంటి పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒకే కాలనీలో వందల మంది లబ్ధిదారులు ఇంటి పై ప్యానెల్స్ ఏర్పాటు ముందు వస్తే కలెక్టరేట్ నుంచి అదనంగా 10 వేల రూపాయల సబ్సిడీ అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.జులై నెలాఖరు వరకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఆసక్తి గల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,జిల్లా సహకార అధికారి శ్రీమాల,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు

- సిపిఐ,ఎం.ఎల్,మాస్ లైన్, ప్రజాపంథా

**టీ మీడియా,జులై 7,గోదావరిఖని :**



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.దేశంలో కార్మిక వర్గంపై మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మార్చింది.ఆదానీ, అంబానీ లాంటి శక్తుల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తున్నది.వారికి అనుగుణంగా లేబర్ చట్టాలను తయారు చేసింది.ఎనిమిది గంటల పని విధానాన్ని కాల రాస్తూ,10 గంటలు 12 గంటలు పని విధానాన్ని ప్రవేశపెడుతున్నది, బ్రిటిష్ కాలం కంటే దారుణంగా కార్మిక వర్గం పై నిర్బంధాన్ని పని భారాన్ని ప్రయోగిస్తున్నది,ఈ స్థితిలో కార్మిక కర్షక వర్గం అంతా ఐక్యంగా జులై 9న జరిగే దేశ వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మాస్ లైన్ శ్రేణులంతా పాల్గొని సమ్మె జయప్రదానికై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు తోకల రమేష్,ఈసంపల్లి రాజేందర్,మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, కలవల రాయమల్లు, పెండ్యాల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా, జులై7,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , కొలన్ వీరేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.

## ఆర్కెపిలో మొహరం వేడుకలు



**టీ మీడియా ,జులై 7, రామకృష్ణాపూర్:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని బీ జోన్ సెంటర్లో, రామాలయం జోడు పంపుల ఏరియాలో మొహరం పండుగ వేడుకలను సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మొహరం వేడుకల్లో హిందువులు, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని దేవుడిని దర్శించుకుని కుడుకా, బెల్లం,దస్తీలు, పువ్వుల దండలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## మంత్రి వర్గ శాఖలపై వాకిటి అసహనం ..

- ఏం చేసుకోవాలంటూ ఆగ్రహం



**టి మీడియా,జులై 7,హైదరాబాద్ :**
తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా దెబ్బతిన్న శాఖలను తనకు అప్పగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన ఐదు శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని చూస్తుంటే ఇది తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదని అన్నారు. "పశుసంవర్థక శాఖ మొత్తం గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇచ్చి నన్నేం చేసుకోమంటారు? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని మంత్రి శ్రీహరి నిరాశ వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.అంతకుముందు కరీంనగర్లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్తో పాటు, కబడ్డీ, హ్యాండ్బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లలో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్గ్రేడ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

## పేదకు సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్

**టీ మీడియా, జులై 7,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ నాయకత్వంలో చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ.31,99,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది:పాల్గొన్నవారు - కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హెచ్ఏఎల్ బషీర్.130 డివిజన్ %-% లబ్ధిదారులు: 9, నిధులు: ?3,39,000పాల్గొన్నవారు - మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్, దుర్గా రావు, శేషా చారి, నూక రాజు, వెంకట్ రెడ్డి.131 డివిజన్ %-% లబ్ధిదారులు: 8, నిధులు: ?4,18,500పాల్గొన్నవారు - మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, నార్లకంటి బాలయ్య, బొంబాయి శ్రీను.132 డివిజన్ %-% లబ్ధిదారులు: 13, నిధులు: ?4,96,000పాల్గొన్నవారు - కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, యేసు, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణా రెడ్డి, విజయ్ హరీష్.నిజాంపేట కార్పొరేషన్- లబ్ధిదారులుమాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత.దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతరులకు చెందిన లబ్ధిదారులు: 18 మంది, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నాం. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని వారు తెలిపారు.

## 9 నుంచి జూనియర్ గర్ల్స్

- స్టేట్ లెవెల్ ఫుడ్ బాల్ పోటీలు

**టీ మీడియా, జులై 7, రామకృష్ణాపూర్:**



రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఈ నెల 9వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జూనియర్ గర్ల్స్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించబడునని జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్స్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు సోమవారం తెలిపారు. స్థానిక స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాళ్లు మాట్లాడారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు బోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీలకు సింగరేణి సంస్థ అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం సంతోషదాయకమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,వోడ్నాల శ్రీనివాస్,సీనియర్ క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.